క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

గరిడేపల్లి : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ పరిధిలో పానుగోడు ఫీడర్‌కు సంబంధించిన విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ రావిరాల నగేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7గంటల నుంచి 10గంటల వరకు పానుగోడు ఫీడర్‌లో అంతరాయం ఏర్పడుతుందని, అందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

16న కంటి వైద్యశిబిరం

హుజూర్‌నగర్ : పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో 16న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్ సోమయ్య, కె.వీరారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్‌నగర్, మేళ్లచెరువు, మఠంపల్లి మండలాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు, వారిపై ఆధారపడిన వారికి, హెల్త్‌కార్డులు ఉన్న వారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ అంజిరెడ్డి

మునగాల : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో 65వ నంబర్ జాతీయరహదారిపై మునగాల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం స్థానిక ఎస్‌ఐ బైరెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ తనిఖీలు నిత్యం ఉంటాయని, వాహనదారులు పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు.

పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించొద్దు



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ అజయ్‌కుమార్

నడిగూడెం : పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించొద్దని ఎస్‌ఐ జి.అజయ్‌కుమార్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత నెలలో జిల్లాలో 30మంది మృతి చెందారని, అవి ఆటో ప్రమాదాలే కావున ప్రతి ఆటోడ్రైవర్ తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని హెచ్చరించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

పండ్లు, బ్రెడ్ పంపిణీ



పండ్లు, బ్రెడ్ పంపిణీ చేస్తున్న సామేలు

మునగాల : కాంగ్రెస్ మండల నాయకుడు కాలె సామేల్ జన్మదినం సందర్భంగా ఆదివారం మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులు, అనాథలు, మానసిక దివ్యాంగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, గుడిపాటి కనకయ్య, చిర్ర నరేష్, సాయి, ఉపేంద్రచారి, రాంబాబు, భార్గవ్, షరీఫ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం : కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి ఎల్క సోమయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల ఎక్స్‌గ్రేషియా తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, వల్లెపు శ్రీను, పల్లపు తిరుమలి, మాతంగి వీరయ్య పాల్గొన్నారు.

శాంతిభద్రతల రక్షణకు సహకరించాలి

మునగాల : శాంతి భద్రతల రక్షణకు ప్రజలు సహకరించాలని, విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్‌ఐ బైరెడ్డి అంజిరెడ్డి హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మునగాల, తాడువాయి, ఆకుపాముల గ్రామాల్లో కేంద్ర పారామిలిటరీ దళాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమస్యాత్మక గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి ఆయా రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ శ్రీనివాసరెడ్డి, సిబ్బంది లక్ష్మణ్, రాంబాబు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు బీఆర్ అంబేడ్కర్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు కాలనీల్లో, పలు చోట్ల ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



కోదాడలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



హుజూర్‌నగర్ : విద్యుత్ కార్యాలయంలో మాట్లాడుతున్న డీఈ వెంకటకృష్ణయ్య



చిలుకూరు : న్యాయశాఖ ఉద్యోగుల ఆధ్వర్యంలో..



కోదాడ : నివాళులర్పిస్తున్న నాయకులు



మునగాల : కొక్కిరేణిలో..



హుజూర్‌నగర్‌రూరల్‌లో..



మునగాలలో అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న ఎంపీడీఓ తదితరులు



నడిగూడెంలో పాల్గొన్న జెడ్పీటీసీ కవిత, ఎమ్మార్పీఎస్ నాయకులు



గరిడేపల్లి : కల్మలచెరువులో..



మేళ్లచెరువులో నివాళులర్పిస్తున్న నాయకులు



కోదాడలో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



మఠంపల్లి : యాతవాకిళ్లలో ..



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో..



నేరేడుచర్లలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్ తదితరులు



హుజూర్‌నగర్ : కాంగ్రెస్ కార్యాలయంలో..



కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



పాలకవీడులో పూలమాలలు వేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



మఠంపల్లిలో పూలమాలలు వేస్తున్న ఎంపీడీఓ, తదితరులు



కోదాడరూరల్ : తొగర్రాయిలో నివాళులర్పిస్తున్న నాయకులు

నూతన అధ్యక్షుడి ఎన్నిక



నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : పట్టణంలో అంబేడ్కర్ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షుడిగా మీసాల శరత్‌బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ మాజీ అధ్యక్షుడు ఇట్టిమల్ల బెంజి, నాయకులు బి.రామారావు, గల్లా వెంకటేశ్వర్లు, సీహెచ్.నాగయ్య, ఐ.శ్రీను, డి.బాబురావు, కె.చంటి, పోతుల జ్ఞానయ్య, ఎల్.నాగేశ్వరరావు, అరుణకుమార్, ఎం.వెంకటేశ్వర్లు, ముత్తయ్య, ముక్కటి, సైదులు, లక్ష్మయ్య, వీరబాబు, నాగరాజు, తిరుపతి రావు, రాము, రవీంద్ర, క్రాంతి, సతీష్ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సభ్యులు

నేరేడుచర్ల : మండల కేంద్రంలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో కేరళ రాష్ట్ర వీశు పండుగ సందర్భంగా ఆదివారం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు శ్రీను, చిట్యాల శ్రీను, సైదులు, సత్యనారాయణరెడ్డి, నాగరాజు, సురేష్ తదితరులున్నారు.

బీజేపీ విజయానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న బాలునాయక్

మఠంపల్లి : ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో ప్రచారం చేసి నల్లగొండ పార్లమెంట్ స్థానంలో బీజేపీ విజయానికి కార్యకర్తలంతా కృషిచేయాలని బీజేపీ గిరిజన మోర్చా నియోజకవర్గ ఇన్‌చార్జ్ బానోతు బాలునాయక్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 15న హుజూర్‌నగర్‌లో విజయ సంకల్ప సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా త్వరలో నల్లగొండలో పార్లమెంట్ స్థాయి గిరిజన మోర్చా సమావేశం నిర్వహిస్తామన్నారు. గిరిజనులంతా ప్రతి బూత్ నుంచి సమావేశాలకు భారీగా తరలిరావాలని కోరారు. ఆయన వెంట రామావత్ నరీనాయక్, రంగానాయక్, తులిచానాయక్, తదితరులున్నారు.

జార్జిరెడ్డి ఆశయాలను కొనసాగించాలి



నేరేడుచర్లలో జార్జిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



మోతె : జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న విద్యార్థులు

మోతె : జార్జిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దామని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్లవరాజు అన్నారు. ఆదివారం మండలంలోని మామిళ్లగూడెంలో ఎస్‌వీ పాఠశాలలో జార్జిరెడ్డి 52వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విప్లవరాజు మాట్లాడారు. జార్జిరెడ్డి పీడీఎస్‌యూ విద్యార్థి ఉద్యమంలో విద్యార్థుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు వై.దినేష్, మల్లయ్య, సంధ్య, అఖిల్, సురేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండల కేంద్రంలో ఆదివారం జార్జిరెడ్డి వర్ధంతిని సీపీఐఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వాసా పల్లయ్య, దేవయ్య, కరుణాకర్, లక్ష్మమ్మ, మౌలాంబీ, జయంతి తదితరులున్నారు.

సీఎంఆర్ బియ్యం లక్ష్యాలను పూర్తిచేయాలి



మిల్లులో తనిఖీ చేస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

గరిడేపల్లి : గత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని మిలర్లను హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు ఆదేశించారు. ఆదివారం మండల పరిధిలోని గడ్డిపల్లి, పరెడ్డిగూడెం గ్రామాల పరిధిలో గల రైస్‌మిల్లులను ఆయన తనిఖీ చేశారు. మిల్లుల నుంచి రోజువారి లక్ష్యాలను పూర్తి చేసే విషయంపై ఆయన ఆరా తీశారు. మిల్లుల యాజమాన్యాన్ని సీఎంఆర్ బియ్యానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోజు వారి లక్ష్యాలను మిల్లర్లు ఎఫ్‌సీఐకి తరలించాల్సి ఉంది. గడ్డిపల్లిలోని సంతోషిమాత రైస్‌మిల్లు, ఎంకేఈఆర్ రైస్‌మిల్లు, పరెడ్డిగూడెం గ్రామ శివారులో ఉన్న ధనలక్ష్మి రైస్‌మిల్లును ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట గరిడేపల్లి తహసీల్దార్ కవితరెడ్డి, సివిల్ సప్లయ్ ఆర్ఐ నబీ తదితరులు పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

నడిగూడెం : మండల కేంద్రం నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మందడినర్సయ్యగూడెం వరకు డబుల్ రహదారి నిర్మాణానికి రోడ్లు, భవనాల శాఖ నుంచి రూ.20 కోట్లు మంజూరైనట్లు ఆ శాఖ ఏఈ బుడిగం సత్యనారాయణ తెలిపారు. ఆదివారం నడిగూడెం నుంచి మందడినర్సయ్యగూడెం వరకు చేపట్టిన సర్వే పనులను పరిశీలించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో మొదటి దఫాగా మునగాల మండలం బరాఖత్‌గూడెం నుంచి కృష్ణానగర్ మీదుగా నడిగూడెం వరకు ఆరు కిలోమీటర్ల వరకు డబుల్ రహదారి నిర్మించినట్లు, రెండో దఫాగా నడిగూడెం నుంచి ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం మందడినర్సయ్యగూడెం వరకు మంజూరైనట్లు తెలిపారు.

కూలీలకు పనిదినాలు పెంచాలి

నేరేడుచర్ల : నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో వ్యవసాయ పనులు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, ఉపాధిహామీ కూలీలకు పనిదినాలను రెండు వందల రోజులకు పెంచి వారిని ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం మండలంలోని కల్లూరు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సాగర్ ఆయకట్టు పరిధిలో వ్యవసాయ కూలీలకు పనులు లేక జీవనం కష్టంగా ఉందన్నారు. ప్రభుత్వం ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను, శ్రీధర్, ధనుంజయగౌడ్ తదితరులున్నారు.

ఏపీ సీఎం జగన్‌పై దాడి హేయమైన చర్య

హుజూర్‌నగర్ : ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య అని టీటీడీ పాలకమండలి సభ్యుడు, హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీడీపీ అధినేత చంద్రబాబు అనుచరులు జగన్‌పై దాడి చేసి గాయపరిచారని, ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో జగన్‌కు పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక ఈదాడి చేయించారని ఆయన ఆరోపించారు. టీడీపీ నేతలు ఎన్ని కుయుక్తులు పన్నినా ఏపీలో మళ్లీ జగన్‌మోహన్‌రెడి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఐదేళ్ల కాలంలో సీఎం జగన్ ఏపీని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపాడని, ఏపీలో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశారని ఆయన అన్నారు. జగన్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలని, చంద్రబాబు హత్య రాజకీయాలను ప్రతిఒక్కరూ ఖండించాలన్నారు.



హుజూర్‌నగర్ : మాట్లాడుతున్న టీటీడీ సభ్యుడు రాంరెడ్డి

నడిగూడెం : ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కన్నెబోయిన రామారావు అన్నారు. ఆదివారం మండలంలోని రత్నవరంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటమి భయంతోనే టీడీపీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.

చిలుకూరు : ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మాజీ మండల అధ్యక్షుడు ముర్తాల వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి భౌతికదాడులకు టీడీపీ శ్రేణులు పాల్పడుతున్నారని అన్నారు. దాడులకు పాల్పడిన వారిపై చట్ట పరమైన కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ త్వరగా కోలుకోవాలని అన్నారు.

‘మద్యం మానండి-మహోన్నతంగా జీవించండి’

మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు గూడా నరసింహారావు ఆదివారం అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ‘మద్యం మానండి-మహోన్నతంగా జీవించండి’అనే నినాదంతో మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి హుజూర్‌నగర్ వరకు మారథాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ.. యువత చెడు మార్గంలో పయనించకుండా, మద్యానికి బానిసలుగా మారకుండా ఉండాలని గాంధీ జయంతికి, అంబేడ్కర్ జయంతికి యువత కోసం మద్యం మానండి-మహోన్నతంగా జీవించండి అనే టీషర్టు ధరించి, జాతీయ జెండాతో మారథాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



మఠంపల్లి నుంచి హుజూర్‌నగర్ వరకు మారథాన్ ప్రారంభించిన నరసింహారావు

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నేరేడుచర్ల : మండలంలోని దాసారం సమీపంలో గల మూసీనది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రవీందర్‌నాయక్ తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

గోశాలకు వరిగడ్డి వితరణ

నడిగూడెం : మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన రైతు మారిశెట్టి నర్సింహారావు ఆదివారం కోదాడలోని అయ్యప్ప గోశాలకు 50గడ్డిమోపులను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను అభినందించారు.

బహుమతులు అందజేత

మోతె : మండలంలోని నామవరంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా రైజింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు హుజూర్‌నగర్ డివిజన్ విద్యుత్ శాఖ డీఈ నిమ్మ వెంకటకృష్ణయ్య ఆదివారం బహుమతులు ప్రదానం చేశారు. బహుమతుల అందజేతకు ముందుగా ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డీఈ మాట్లాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో నేటి యువత విద్యతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తండు మల్సూర్, మాజీ ఎంపీటీసీ చేగోని శ్రీను, ఎంపీటీసీ దైద శ్రవణ్, లచ్చుమళ్ల ఆనందకిశోర్, నిమ్మ పవన్, గండమళ్ల శ్రీను, వాస మదార్, నిమ్మ భిక్షం, లచ్చుమళ్ల విజయ్, గండమళ్ల రాంబాబు, బన్ని, లయన్, వెంకటేష్, నిమ్మ ప్రభాకర్, నిమ్మ చరణ్, బక్కయ్య పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో ఉగాది, అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి జిల్లా షటిల్ టోర్నమెంట్‌లో విజేతలకు ఆదివారం పట్టణ పరిధిలోని గోవిందపురంలో బహుమతులు ప్ర దానం చేశారు. ఈ సందర్భంగా పలువురు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చిలక బత్తిని సౌజన్య, బుల్లెద్దు ధనమ్మ, అంబేద్కర్ లయన్స్ యూత్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పాలకవీడు : మండలంలోని రాఘవపురం గ్రామంలో ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని బెట్టెతండా గ్రామానికి చెందిన మోతీలాల్ యువసేన టీం మొదటి బహుమతి గెలుపొందింది. ఈ సందర్భంగా ఆదివారం వారికి ఎంపీపీ భూక్యా గోపాల్ రూ.15వేల నగదు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారావు, సైదులు, గోపాల్, మోతీలాల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

సైదులు ఆశయసాధనకు కృషిచేయాలి

మునగాల : మండలంలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు వీరబోయిన సైదులు ఆశయసాధనకు కృషిచేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కొక్కిరేణిలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నందిగామ సైదులు అధ్యక్షతన నిర్వహించిన సైదులు సంతాపసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ రావులపెంట బ్రహ్మం, శంభయ్య, లింగయ్య, డీవైఎఫ్ఐ, కాంగ్రెస్, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, న్యూడెమోక్రసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.